


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 13 జూన్ 2025 పేజీలు : 8


## విద్యతో ఆర్థిక అసమానతలు దూరం

- ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- సిరిసిల్లలో విద్యార్థులకు యునిఫామ్స్, పార్య పుస్తకాలు పంపిణీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలు దూరమవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యునిఫామ్స్, పార్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.720 మంది విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు,యునిఫామ్స్ ఇతర సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, లాయర్ ఇతర ఉన్నత ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగమే లక్ష్యంగా చదవాలని వాటిని సాధించాలని ఆకాంక్షించారు. దీంతో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మార్చుకునే అవకాశం వస్తుందని వివరించారు. ప్రతి విద్యార్థి పుస్తకాలలోని ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిగే పాటలకు సంబంధించి అంశాలను స్కూలుకు రాకముందే చదివి వెళ్లాలని, దీంతో ప్రతి అంశంపై సమగ్ర అవగాహన వస్తుందని తెలిపారు. పాఠ్యాంశాలలో అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ పాఠశాలలోని విద్యార్థులకు అన్ అకాడమీ ద్వారా ఐఐటి, నీట్ తదితర పోటీ పరీక్షలపై శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పేరెంట్ టీచర్ మీటింగ్లో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే ఎంఈఓ, డీఈఓ ఇతర అధికారులు దృష్టికి తీసుకు రావాలని సూచించారు. పాఠశాలలో భోజనం తయారు చేసే విభాగంలో కట్టెల పొయ్యిని వెంటనే తొలగించాలని సిలిండర్లపై సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి వినోద్, ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



### ట్రాఫిక్ నిబంధనలపై

## విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- పోలీస్ పాఠశాల... యువ పౌరుల కోసం రోడ్డు భద్రత విసూత్న కార్యక్రమం



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 12 : ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్లో పోలీస్ పాఠశాల... యువ పౌరుల కోసం రోడ్డు భద్రత విసూత్న కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు మరియు విద్యార్థుల మధ్య స్నేహపూరిత సంబంధాన్ని ఎర్పరచడానికి, ప్రతి వారం జిల్లాలోని ఒక్కో పాఠశాలకు పోలీసులు వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తారన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డుపై సురక్షితంగా ఏలా నడవాలి ,రోడ్డు దాటేటప్పుడు పాటించాల్సిన నియమాలు, కారు, బస్సులు, బైక్లపై ప్రయాణించేటప్పుడు సీట్బెల్టు, హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని, ఈ యొక్క కార్యక్రమాలపై ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు, ఇంటి దగ్గర ఉండే చుట్టు ప్రక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ పెరుక కరుణాకర్, ఐటీ కోర్ ఇన్స్ట్రక్టర్ రఫీక్ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

- కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూన్ 12 :** బెల్టుషాపులు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున ఆరేపల్లి గ్రామం నుండి కొందరు వ్యక్తులు 100 డైల్ కాల్ చేసి ఆరేపల్లిలో ఒక కాలనీలో గుర్రం శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఇంటిలో గత కొంతకాలంగా బెల్ట్ షాపు పెట్టుకొని నడుపుచు కాలనీలో ఉన్న వారికి ఇబ్బందులు కలిగిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. చాలామంది అక్కడికి వచ్చి త్రాగి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి, ఆరేపల్లికి వెళ్లి గుర్రం శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంటి వద్ద తనిఖీ చేయగా తన ఇంటి వెనకాల ఉన్న గడ్డివాములో సుమారు 101 లీటర్ల మద్యం బాటిళు ,, ఒక సెల్ ఫోను ఉండగా వాటిని పంచుల సమక్షంలో పంచనామా జరిపి వాటిని స్వాధీనపరచుకున్నామని తెలిపారు. ఈ మద్యం అనుమతి లేకుండా విక్రయిస్తున్న గుర్రం శ్రీనివాసును అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని, పోలీసులు స్వాధీన పరుచుకున్న మద్యం విలువ అందాజా 45 వేల రూపాయల వరకు ఉంటుందని, ఇక నుండి ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం అమ్మినా, కాలనీలో ఉన్న ప్రజలను ఇబ్బందుల గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హచ్చరించారు.

## యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాలి

- ప్రభుత్వం మంజూరు చేసిన 50 కోట్లను రోడ్డు విస్తరణకు వినియోగించాలి
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 12 :** జగిత్యాల పట్టణంలోని ప్రధాన సమస్యగా మారిన యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాలని, ప్రభుత్వం మంజూరు చేసిన 50 కోట్లను రోడ్డు విస్తరణకు వినియోగించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా ఏర్పడడంతో జగిత్యాలలో ట్రాఫిక్ రద్దీ పెరిగిందని, 2008-09లో యావర్ రోడ్డు విస్తరణకు ప్రయత్నం చేయడంతో పాటు, ట్రాఫిక్ మళ్లింపుకు బైపాస్ రోడ్లు ఏర్పాటు చేసి గొల్లపల్లి, ధర్మపురి రోడ్లతో లింక్ చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం 60 ఫీట్లు ఉన్న యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాలని, రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లింపులు చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నానని,జిల్లా కలెక్టర్ ఈ విషయం పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కేవలం ప్రభుత్వ కార్యాలయాల వద్దనే రోడ్డును విస్తరించి వదిలేశారన్నారు. యావర్ రోడ్డు విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని, యావర్ రోడ్డు జాతీయ రహదారి కావడంతో స్థానిక ఎంపి సహకారంతో నిధుల మంజూరుకు అవకాశం ఉందన్నారు. రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల మున్సిపాలిటీ ప్రత్యేకంగా రూ.50 కోట్ల నిధులు

2లో

## మన ఊరు.. మన పాఠశాల..




**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 12 :** అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలలో బోధన అందుతుందని మన ఊరు మన పాఠశాలలోని విద్యార్థులను చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ మండలం మైతాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు శ్యామల,మంగ, ఉపాధ్యాయులు వేముల మధు, కలువకోట కార్తీక్,వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్య, సిద్ది గంగారాజం, కొండూరి రజినీకాంత్ లు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుతోనే రైతు సమస్యలు పరిష్కారం




**చురకలు విలేకరి,రాయికల్, జూన్ 12 :** దీర్ఘకాలంగా నెలకొన్న వ్యవసాయ స్థల సమస్యలు రెవెన్యూ సదస్సుతోనే రైతులకు పరిష్కారం అవుతాయని తహసిల్దార్ నాగార్జున్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని రామాజీపేట్ భూపతిపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు.రైతుల నుండి నేరుగా సమస్యల దరఖాస్తులను తీసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు పద్మయ్య, దేవదాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు విలేకరి,ఎండపల్లి, జూన్ 12 :** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని గురువారం వారి కార్యాలయంలో ఉమ్మడి వెల్గటూర్, ఎండపల్లి మండలాల మాజీ ఎంపీపీలు పొనుగోటి శ్రీనివాస రావు, మొహమ్మద్ రజియా బషీర్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

## సుఖాషి యాదగిరిని పరామర్శించిన ప్రణవ్



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 12 :** వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుఖాషి యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా వారి నివాసానికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలుసుకున్నారు. ప్రమాదకనికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-జూన్ 13న పెద్దపల్లి జిల్లాలో మంత్రుల పర్యటన**
**-4 నూతన పోలీస్ స్టేషన్ల ప్రారంభోత్సవం, సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**
**-పెద్దపల్లి పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) జూన్ 12 :** జూన్ 13 న పెద్దపల్లి జిల్లాలో జరగనున్న మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంత్రుల పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్ లో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం, సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డులోని మహిళా పోలీస్ స్టేషన్, జెండా చౌరస్తా వద్ద నిర్మించనున్న మార్కెట్, చందంపల్లి, రాంపల్లి లో పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, జూన్ 13న పెద్దపెల్లి జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు పర్యటించ నున్నారని,ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన నాలుగు పోలీస్ స్టేషన్లను మంత్రులు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం చందంపల్లి లో (196), రాంపల్లి లో (288) నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని అక్కడే బహిరంగ సభలో కూడా పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు మంత్రులు వచ్చేందుకు ప్రత్యేక రూట్ ఏర్పాటు చేయాలని, అక్కడ సభ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.చందంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వద్ద వీఐపీలకు ప్రత్యేకంగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని,ప్రజలకు అవసరమైన మేర త్రాగునీరు అందుబాటులో పెట్టాలని, భోజన ఏర్పాట్ల వద్ద ఎక్కువగా జనం ఒకే చోట రాకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఏసిపి కృష్ణ , ఎలిగేడు తహసిల్దార్ యాకన్న, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పిడీ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద దళిత కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ అండ

**-గృహ నిర్మాణానికి ఆర్థిక చేయూత**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) జూన్ 12 :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవ నగర్ లో దళిత కుటుంబానికి చెందిన బెజ్జాల అనిల్-మమత కు పెద్దపెల్లి రేడ్ క్రాస్ సొసైటీ అండగా నిలిచింది. కూలీ నాలి పని చేసుకునే అనిల్ కుటుంబం పూరీ గుడిసెలో నివసిస్తుంది. ప్రతి వర్షాకాలం ఈ గుడిసెలో ఉండడం వారికి,ఇద్దరు పిల్లలకి ఇబ్బందిగా మారింది.గతంలో పక్కనే గోడల వరకు ఆగిపోయిన గృహం ఉంది.ఈ విషయంపై స్థానిక తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు లు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు తెలియజేశారు దీంతో వారు స్పందించారు. ఆ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తామని దాతలు ముందుకు వచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు,రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, సభ్యులు మీసాల సత్యనారాయణ, పోరండ్ల పరమేశ్వర్,రేకులపల్లి శాశంక, గర్రెపల్లి సంపత్ కుమార్ వేల్పూరి సంపత్ రావు,కంకటి శ్రీనివాస్, బత్తుల రమేష్, పంపాటి శ్రీకాంత్ లు కలిసి ఇప్పటి వరకు 40 సిమెంట్ బస్తాలు, 16 రేకులు, 8 ఇనుప పైపులు, రెండు ట్రిప్పుల బ్రిక్స్, రూ. 20వేలు సుతారి ఖర్చు కింద ఇచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ కి రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాద్రాపు ప్రశాంత్, బొంగురాల రవి, కొవ్వూరి సురేష్, వేగోళపు మల్లయ్య, సందవేన కుమార్ యాదవ్, బెజ్జాల రాజయ్య, భోగే సతీష్, లింగాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాలి



**మొదటి పేజీ తరువాయి...**మంజూరు చేసిందని. ఈ నిధులను రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం అందించడానికి వినియోగించాలని సూచించారు. నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని, ఈ విషయమై ఎలక్షన్ కమిషనర్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, కల్లెపెల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, చందా రాధాకిషన్, జితేందర్, మున్నా, మొగిలి, రఘువీర్ గౌడ్, గుండా మద్దు. గిరిధర్, సాయి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు పునః ప్రారంభం



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 12 :** వీణవంక మండలంలోని మామిడాల పల్లి,బేతిగల్, కనపర్తి ప్రభుత్వ పాఠశాలలో నేడు పాఠశాల పూనా ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మనం పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు పంపించేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిడాలపల్లి ప్రధానోపాధ్యాయులు ఎస్ శోభారాణి, కే కిషన్ రెడ్డి, తిరుపతి ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి

**-జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (12) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని కోమటికోండాపుర్ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల లో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమము లో పాల్గొని, పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్ లు, యూనిఫామ్స్ లను జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బడి ఈడు పిల్లలందరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు చక్కటి నైపుణ్యంతో భోదించడం వల్ల నాణ్యమైన చదువు విద్యార్థులకు అందుతుందని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, రాణి, నర్మదా, జ్యోష్ణ,అంగన్వాడీ కార్యకర్తలు లయ, స్వరూప విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ జపాన్ బ్లాక్ బెల్ట్ ప్రశంసా పత్రాల అందజేత

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (12) :** జపాన్ కరాటే అసోసి యేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ ఆధ్వర్యంలో జపాన్ మాస్టర్ల సమక్షంలో గచ్చిబౌలి ఇండోర్‌స్టేడియం హైదరా బాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వై. నవీన్, ఏ.విశ్వంత్‌లకు గురువారం రోజున జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ జగిత్యాల ఇబ్రహీంపట్నం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వ హించిన బెల్ట్ ప్రధానోత్సవ కార్యక్రమం లో జపాన్ దేశం నుండి అందిన జపాన్ బ్లాక్ బెల్ట్ డిప్లొమా ప్రశంసా పత్రాలను, జపాన్ సభ్యత్వ కార్డులను జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతుల మీదుగా అందజేశారు. మరియు బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధిం చిన జూనియర్ కరాటే విద్యార్థులకు బెల్టులు,ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాస్టర్ కరాటే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన జె.కె.ఏ.ఐ



కరాటే ఆర్గనైజేషన్ నుండి జిల్లాలోనే మొట్టమొదటి సారిగా అంతర్జాతీయ జపాన్ బ్లాక్ బెల్ట్ డిప్లొమా సాధించిన విద్యార్థులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్, కరాటే మాస్టర్లు వై.నవీన్ ఏ. విశ్వంత్, ఎస్.విశ్వతేజ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాటపై అవగాహన

**-సిడిపిఓ వాణిశ్రీ**



**చురకలు విలేకరి,జగిత్యాల, జూన్ 12 :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ బీర్పూర్ మండలాలలో గల సారంగాపూర్, లచ్చక్క పేట,చిత్రవేని గూడెం,తాళ్ల ధర్మారము అంగన్వాడీ కేంద్రాలలో గురువారం సిడిపిఓ వాణిశ్రీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కిచెన్ గార్డెన్లో మొక్కలు విత్తనాలను నాటడం జరిగింది. అనంతరం సిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్స్ పెంచాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్స్ బలోపేతం చేసేలా మూడు సంవత్స రాలు పూర్తి అయిన పిల్లలని అందర్నీ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని సిడిపిఓ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రైవేటు స్కూల్‌కు దీటుగా అంగన్వాడీ కేంద్రాలను రూపుదిద్దడానికి కోసం ప్రభుత్వము అన్ని రకాల సౌకర్యా లను టాయిలెట్స్ వాటర్ కరెంటు ప్రీస్కూల్ మెటీరియల్ యూనిఫామ్స్ కూడా సప్లై చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లుల కమిటీ మెంబర్స్, డ్వాక్రా మహిళలు,సూపర్వైజర్స్ శైలజ, లతలు అంగన్వాడీ టీచర్స్, ఆయాలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూన్ 12 :**

మెట్‌పల్లిలోని లైబ్రరీని సందర్శించి అక్కడ చదువుకుంటున్న అభ్యర్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కి పలు సమస్యలు వివరించిగా వాటిని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం మెట్ పల్లి లోని వెల్లుల్ల రోడ్‌లో గల స్మశాన వాటికని పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్.. స్మశాన వాటికలో నీటి సమస్య ఉన్నందున వాటి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారితోపాటు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# అట్టహాసంగా రవీంద్ర స్కూల్ ప్రారంభోత్సవం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,జూన్ 12 :** మెటుపల్లిలో నూతనంగా నెలకొల్పబడిన రవీంద్ర స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. రవీంద్రస్కూల్ వాతావరణం పిల్లల మానసిక,శారీరక ఎదుగుదలకు అనుగుణంగా ఆహ్లాదకరంగా ఉందని తెలిపారు. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే మెటుపల్లి మరియు పరిసర గ్రామలలోని తల్లిదండ్రుల అత్యధిక ఆధారణాభి మానాలు పొంది అధిక అడ్మిషన్లు సాదించినందుకు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ సుద్దాల రాజేశ్వర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ స్కూల్ తేది జూన్ 16 సోమవారం నుండి తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని స్కూల్ ప్రిన్సిపాల్ సుద్దాల రాజేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర స్కూల్ & కళాశాల చైర్మన్ శ్రీ సుద్దాల నారాయణ గౌడ్, కరస్పాండెంట్ శ్రీమతి సుద్దాల హారిక మేడం కళాశాల ప్రిన్సిపాల్ ఉప్పులపు శ్రీనివాస్, స్కూల్ మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌ను కలిసిన పొనుగోటి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 12 :** తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు గురువారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు పలువురు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన జువ్వాడి నర్సింగ రావు





**చురకలు విలేకరి,కోరుట్ల, జూన్ 12 :** ఇటీవలే మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరిలను గురువారం హైద్రాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ కోరుట్ల నియోకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరిలను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావాల మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితునికి జైలుశిక్ష

**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, జూన్ 12 :** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్తెక్కపల్లి గ్రామ శివారులోని ఓ ట్రాన్స్ఫార్మర్ నుండి కాపర్ వైర్, ఆయిల్ ను గుర్తు తెలియని వ్యక్తి దొంగలించినట్లు ఏ ఈ సుంక త్రిమూర్తి 2021లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితుడైన పల్లిపాటి ఏసుదాసును పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుండి 87 ట్రాన్సఫార్మర్ల కాపర్వైర్, ఆయిల్ను స్వాధీనం చేసుకొని కోర్టు హజరుపర్చారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం కేసు వాదించగా విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఎస్. నారాయణ నేరం రుజువు కావడంతో నిందితునికి మూడు సంవత్సరాల మూడు నెలల జైలుశిక్ష, రూ.3వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

# మాజీ మంత్రి కొప్పుల జీవిత ప్రస్థానం పుస్తకావిష్కరణ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 12 :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవిత చరిత్రపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు, నూతి మల్లన్న రచించిన "ఒక ప్రస్థానం" పుస్తకాన్ని వెల్గటూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్, మాజీ సర్పంచ్ చల్లూరి రూపారాణి నివాసంలో పార్టీ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ సింగరేణి సంస్థలో కోల్ కట్టర్ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి అభ్యుదయ



భావాలతో ఈశ్వర్ సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ప్రభుత్వ విప్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా, పదవులను నిర్వహించి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపును సాధించారని, ఎంతో ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. 6 సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత ఈశ్వరిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, చల్లూరి. రామ్ చందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, కొప్పుల సురేష్, పెద్దూరి భరత్, రంగు తిరుపతి, బందెల రాజేష్, కనపర్తి సుధాకర్ రావు, గుండ జగదీశ్వర్, ఎర్రోళ్ల మహేష్, బాలసాని సత్యం, గర్వందుల స్వామి, అనుమాల తిరుపతి, మోతుర్కర్ శేఖర్, పల్లెర్ల సతీష్, వో ల్లాల విజయలక్ష్మి, ఇప్ప లావణ్య, మేకల రాజేశ్వరి, శివరాత్రి నరేష్, మెరుగు అశోక్, గుమ్ముల అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-జిల్లా విద్యాధికారి రాము**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 12 :** ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగ పరచుకొని తమ విద్యార్థుల ఉద్యోగ భవిష్యత్తు మాటలు వేసుకోవాలని జిల్లా విద్యాధికారి కె రాము అభిప్రాయ పడ్డారు. గత కొన్నేళ్ళుగా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం వల్ల మూతపడిన పాఠశాలలు తిరిగి తెరిపించడం అభినందనీయమని ఆయన అన్నారు. బడిబాటలో భాగంగా గురువారం వెల్గటూరు మండలంలోని కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల, వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల పున ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు ఉచిత యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన శాఖ పరంగా అవసరమైన చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. బడులలో విద్యార్థుల నమోదును పెంచి బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ప్రధానంగా మూసివేత అనంతరంపున ప్రారంభమైన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి బడులను కాపాడుకునే బాధ్యత స్థానికులపై ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వపరంగా అందే ఉచిత పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫార్మ్స్, మధ్యాహ్న భోజన నిర్వహణ, సుశిక్షితులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధన వంటి సౌకర్యాల గురించి ఆయన తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో



వెంకటేశ్వరరావు, తహసిల్దార్ శేఖర్, సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారులు చిప్ప సత్యనారాయణ, కొక్కుల రాజేష్, మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చిప్ప నందయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్ అరుణ, వీరబత్తిని శ్రీనివాస్, నీలం సంపత్ కుమార్, ఆర్ ఐ రామ్ రెడ్డి, కార్యదర్శి ప్రసాద్, ఏ ఏ పీసీ చైర్మన్లు రామిళ్ళ సత్తవ్వ, పీస గంగరాజవ్వ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వైద్య వెంకటేష్, బి రజిని, మాజీ సర్పంచులు కొప్పుల విద్యాసాగర్, రాందేని కోటయ్య, ఉప సర్పంచ్ ముచ్చర్ల తిరుపతి, నాయకులు వేల్పుల రవి, అల్లం అనిల్, కంది రమేష్, సీసీఓ శ్రీనివాస్, ఐఈఆర్‌టి శ్రీలత, పిటిఐ శకుంతల, పిటిఎస్ సత్యనారాయణ, మెసెంజర్ చంద్రయ్య, యువజన మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ వికటించి మహిళ మృతి



**-ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యుల ఆందోళన**

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 12 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గర్భ సంచి ఆపరేషన్ వికటించి మహిళ మృతి చెందింది. దీంతో ఆగ్రహించిన మహిళ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆసుపత్రి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండలం పోచంపేట గ్రామానికి చెందిన అయిత గంగాధర్ భార్య రాజవ్వ దంపతులకు సంతానం కలుగక పోవడంతో జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరీక్షలు చేపించుకున్నారు. రాజవ్వ గర్భ సంచికి గడ్డలు ఉన్నాయని, వాటిని సర్జరీ చేసి తొలగిస్తే సంతానం అవుతుందని చెప్పి ఆపరేషన్ చేశారు. అయితే ఆపరేషన్ వికటించి రాజవ్వ మృతి చెందింది. అయితే వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా రాజవ్వ మృతి చెందిందని ఆరోపిస్తూ గ్రామస్థులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వైద్యురాలిపై తగు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మున్నూరుకాపు విద్యార్థి

# వసతి గృహంలో వసతి సౌకర్యం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 12 :** హైదరాబాద్ కాచిగూడ లో ఉన్న మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం లో జిల్లాల నుంచి వచ్చే మున్నూరు కాపు విద్యార్థులు వసతి సౌకర్యం పొందవచ్చని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తగు ధ్రువపత్రాలతో ఈ నెల జూన్ 14 వ తేదీ నుంచి 28 జూన్ వరకు దరఖాస్తులు స్వీకరిస్తా మని, అర్హులకు తగు సాయం అందిస్తా మని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్.వెంకట్ రావు ప్రకటించార న్నారు. పి.జి., డిగ్రీ, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఎం.బి.బి.ఎస్, బి.ఫార్మసీ, బి.ఈ, హెూటల్ మేనేజిమెంట్ లాంటి కోర్సుల్లో 2025-2026 విద్యా సంవత్సరం లో అడ్మిషన్లు పొందే వీలుందని, కార్యాలయం సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ఇతర వివరాలకై ఫోన్ నెంబర్ .040-24658160, 9491627404లో సంప్రదించవచ్చని మున్నూరు కాపు విద్యార్థుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

## పట్టణ బీజేపి నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 12 :** మెట్పల్లి పట్టణ శాఖ బిజేపి నూతన కార్యవర్గాన్ని గురువారం పట్టణ బిజెపి అధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్, బోడ్ల నాగేష్, మద్దెల లావణ్య, జెట్టి రూపేష్. జంగుల అనిల్, తోగిటి రమేష్, కానూరి గంగాసాగర్, సుంకె ఆశోక్, తోకల నరేష్, ప్రధాన కార్యదర్శులుగా సుంకెటి విజయ్, మర్రి నందకిషోర్, కుడుకల రఘు, పన్నాల రాఘవరెడ్డి, కార్యదర్శులుగా అరిగేల రాకేష్, ముక్క నరేష్, గుంటుక హన్మాండ్లు, మొగిలిపాక రాజయ్య, బోడ్ల ఆనంద్, దండిక వర్సయ్య, కొయ్యల లక్ష్మణ్, కాదాస్తు శ్రీనివాస్, కోశాధికారిగా తల్లోజి భాస్కర్, కార్యవర్గ సభ్యులు దత్తు, సునీత, రాజు, నరేందర్, నవీన్, శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజ్కుమార్, శ్రావణ్, మల్లేష్, సురేష్, చిన్న రాజం, రమేష్. లక్ష్మినారాయణ, భూమేస్, పెద్ద రాజంలను నియమించారు.

## రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూన్ 12 :** కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో గురువారం రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా.డి.పద్మజ మాట్లాడుతూ వర్షకాలంలో వేయాల్సిన వరి వంగడాల గురించి రైతులకు అవగాహన కల్పించి, వరి సన్నరకాలు, జెజిఎల్ 27356. కెఎన్ఎం 1638 రకాలను గురించి వివరించారు. అనంతరం శాస్త్రవేత్త వై.స్వాతి మాట్లాడుతూ వరి, ఇతర పంటల్లో వచ్చే తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించి, రైతులు విత్తనాలను శుద్ధి చేసుకోవాలని సూచయించారు. అనంతరం ఏవో పి. జ్యోతి మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వాడవద్దని, దుక్కిలో నూటి ఎరువులు డిఏపి వాడాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. అనంతరం గ్రామ పంచాయితీ ఆవరణలో ఉసిరి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 12 :** మెట్ పల్లి పట్టణంలోని గ్రంథాలయాన్ని గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు. ఈ సందర్బంగా గ్రంథాలయంలో చదువుకుంటున్న అభ్యర్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేకు అభ్యర్థులు పలు సమస్యలు వివరించిగా వాటిని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మంత్రులను కలిసిన నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 12 :** హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను గురువారం మాజీ కౌన్సిలర్ రేపల్లె హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నూతన పోలీస్ స్టేషన్లకు ఎస్ హెచ్ ఓలు వీరే

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) జూన్ 12 :**
పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరైన పోలీస్ స్టేషన్లకు (ఎస్ హెచ్ ఓ) అధికారులను కేటాయిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా మంజూరైన పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్గా పురుషోత్తంను నియమిస్తూ ఉత్తర్వులు వెల్లడించారు. పెద్దపల్లి రూరల్ ఎస్ఐగా మల్లేశ్ను నియ మించారు. నూతనంగా మంజూరైన ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా సత్యనారాయణను



నియమించారు. పురుషోత్తం ప్రస్తుతం రామగుండం ఎస్ బి లో పనిచేస్తున్నారు. రూరల్ ఎస్ఐగా నియమితులైన మల్లేశ్ ప్రస్తుతం పెద్దపల్లి ఠాణాలో ఎస్ఐ 2గా పని చేస్తున్నారు. ఎలిగేడు ఎస్ఐగా నియమితులైన సత్యనారాయణ ప్రస్తుతం మంచిర్యాల వీఆర్ లో ఉన్నారు. ఈ మూడు పోలీస్ స్టేషన్లలో శుక్రవారం రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించనున్నారు. ఇప్పటికే ప్రారంభోత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత రెండు రోజులుగా ఏర్పాట్లను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పర్యవేక్షించారు. గురు వారం రోజున జిల్లా కలెక్టర్ వయా శ్రీహర్ష ఏసిపి జి కృష్ణ ఆయా పోలీస్ స్టేషన్లను పరిశీలించారు.

# కార్మికుల కుటుంబాలకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు

**-ఆర్ జి త్రీ ఇన్చార్జి బియ్యం కొలిపాక నాగేశ్వరరావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 12 :** సింగరేణి సంస్థ ఆర్.జి.3 పరిధిలోని క్వార్టర్లలో మరియు కార్మి కులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం అని ఆర్.జి.3 ఇన్చార్జి జిఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు



చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా సెక్యూరిటీ చెక్ పోస్ట్ లలో తలుపు, కిటికీలు లేనిచోట నూతన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ, సివిల్ విభాగాలలో ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం, ఏరియాలోని సెక్యూరిటీ చెక్ పోస్ట్ లలో ఎ.సి.లను అమర్చడం, ఓసిపి-1, ఓసిపి-2 ఉపరితల గనులలో స్క్రాప్ యాడ్ ఏర్పాటు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో త్రాగు నీటి కోసం బోర్ వేయించడం, సెంటినరీ కాలనీలో పారిశుధ్య పనులు చేయడం, ఓసిపి- 2 లోని ఎస్ అండ్ డి, ఎలక్ట్రికల్ సెక్షన్స్లో ఆర్.ఓ. ప్లాంట్ ను ఏర్పాటు చేయడం, ఓసిపి-2 బేస్ వర్క్ షాప్, డంపర్ సెక్షన్ నుండి మిషన్ షాప్ వరకు రూఫ్ రేకులు మార్చడం, ఓసిపి-2 బేస్ వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల కోసం విశ్రాంతి గది, మరుగుదొడ్లను నిర్మించడం, ఆర్జీ-3, ఎపిఎలోని జనరల్ మేనేజర్ కార్యాల యం, వివిధ ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ ల కార్యాలయాలను ఆధునీకరించి, నూతన సామాగ్రి ఏర్పాటు చేయడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, ఇ.గంగాధర్, బి.భాస్కరరాజు, ఏరియా ఇంజనీర్లు వై.వి. శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బి.వి.సత్యనారా యణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, ఉదయభాస్కర్, చంద్రశేఖర్, టి.రఘు రామ్, షబ్బీరుద్దీన్, అధికారులు మతీన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వివిధ ప్రారంభోత్సవాలు

**-హాజరుకానున్న మంత్రులు శ్రీధర్ బాబు పొంగులేటి**

**చురకలు ప్రతినిధి (పెద్దపల్లి) కమాన్ పూర్ జూన్ 12 :** పెద్దపల్లి జిల్లా లో వివిధ అభివృద్ధి పనులను శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎలిగేడు నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభో త్సవం, 1050 నిమిషాలకు పెద్దపల్లి కలెక్టరేట్ సఖి కేంద్రం సమీపంలో పెద్దపల్లి




రూరల్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం మంత్రులు చేస్తారు. 11 10 నిమిషాలకు కలెక్టరేట్ సమీపంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం, 11:30 నిమిషాలకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో పెద్దపెల్లి మహిళా పోలీస్ స్టేషన్ను మంత్రులు ప్రారంభం చేస్తారు. 11 గంటల 50 నిమిషాలకు పెద్దపల్లి సాగర్ రోడ్డు వద్ద గల కూరగాయల మార్కెట్లో నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 12: 20 నిమిషాలకు చందపల్లి మరియు రాంపల్లి గృహ సముదాయాల ప్రారంభోత్సవం నిర్వహిస్తారు. అనంతరం 12 గంటల 40 నిమిషాలకు చందపల్లి గృహ సముదాయాల వద్ద పబ్లిక్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని విద్యను తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన సూచించారు.

# జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** ఈ నెల 14వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, కక్షిదార్లు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని ప్రజలకు సంబంధించిన సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు ఎంతో మేలు

**-ఆయిల్ ఫామ్ తోటలు పండిస్తున్న రైతులకు సన్మానం**

**చురకలు విలేఖరి వీణవంక జూన్ 12 :** వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలో " బంగారు రైతు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. నాయకులు పామాయిల్ పంటల సాగునుద్దేశించి వారు మాట్లాడుతూ.. గోద్రాప్ కంపనీ వారి ఆధ్వర్యంలో లోహియా కంపనీ వారి సౌజన్యంతో పామాయిల్ తోటల సాగు కోసం రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అనగా అంతర పంటలకి గాను ఎకరకి 4200 ఆర్థిక సహాయాన్ని అందింస్తున్న విషయాన్ని తెలియజేస్తూ పండించిన పంటను కూడా కంపనీ వారే మార్కెటింగ్ చేసే బాధ్యత తీసుకొని పంటను కొనేందుగాను గ్యారంటీ కార్డుని అందిస్తుందని చెప్పారు. వ్యవసాయం



చేయుటలో ఏఏపంటలు వేయాలి, ఏపంటలు వేస్తే లాభాలు ఎలావుంటాయో వాటిని బేరీజు వేసుకొని వాటిని క్షణ్ణంగా తెలుకొని ఒక అవగాహనతో ఈ పామాయిల్ పంటలపై. మన గ్రామంలో ఆయిల్ పామ్ పంటను పండి స్తున్న నేటి సన్మానగ్రహీతలు గుడిపాటి శివరెడ్డి, నందికొండ మల్లారెడ్డి, మాధవరెడ్డి అభినందనలను తెలియజేస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని అత్యధికంగా రైతులు ఈ పామాయిల్ పండించుటకు ముందుకొచ్చి పంటల్ని బాగా పండించి అధికమైన లాభాలనుగడిస్తూ రైతురాజుగా జీవిస్తూ రైతురాజుగా మరో క్రొత్త తరానికి నాంది పలికి రైతేరాజు అనే నూతన యుగాన్ని సృష్టించాలని కోరుకుంటూన్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎంపీటీసీ నాగిడి సంజీవ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ కటుకూరి మదుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ తాడిచెర్ల కొమురయ్య, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి .రషీద్ పాషా, లోహియా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ పట్నాయక్, నిర్వాహకులు భరత్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ ,వేణు లు రైతులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

**-తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**

**చురకలు విలేఖరి,హుజురాబాద్, జూన్, 12 :** గురువారం రోజు హుజురాబాద్ పట్టణం లో ఉర్దూ భవన్ ఏరియాలో బడిబాట కార్యక్రమాన్ని సభాధ్యక్షులు కైరునిస బేగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాలలో బాల బాలికల పిల్లలను చేర్పించండి వారి యొక్క భవిష్యత్తును చక్కదిద్దవలసిన బాధ్యత ప్రతి తల్లిదండ్రుల మీద ఉంటుందని పిల్లలను బడికి పంపించినట్టయితే వాళ్లు చదువుకొని బాగుపడతారు అలాంటప్పుడు వాళ్లను చదివించవలసిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉంటుందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భముగా తెలియజేస్తూ ఉర్దూ మీడియం పాఠశాలలలో చదువుకున్న పిల్లలకు ఉచితముగా రాష్ట్ర ప్రభుత్వం డ్రెస్సెస్ షూస్ పుస్తకాలు భోజనం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుంది కనుక మీ యొక్క పిల్లలను ఉర్దూ మీడియం పాఠశాలల్లో చేర్పించండి వాళ్లు చదువుకున్న తర్వాత వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ప్రవేట్ కంపెనీలలో పని



చేయడానికి అన్ని అర్హతలు వారికి ఉంటాయని తెలంగాణ రాష్ట్రంలో రెండవ అధికార భాష ఉర్దూ ఉంది కనుక ఉర్దూ మీడియం పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇంగ్లీషు మ్యాస్ సోషల్ సైన్స్ తెలుగు అన్ని భాషలు పిల్లలకు రావడానికి అవకాశం ఉంది ఇంత మంచి సౌకర్యాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించినప్పుడు మీ పిల్లలను ఉర్దూ మీడియం పాఠశాలల్లో చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తల్లితండ్రులకు బడిబాట ర్యాలీ సందర్భంగా పిలుపుచ్చారు ఈ కార్యక్రమంలో కైరునిస బేగం బి ఉమాదేవి గులాబ్ మైనుద్దీన్ తమన్నా బిస్మిల్లా భాను అంజు తరహానా తక్కలమ్మ లతోపాటు బాల బాలికల తల్లితండ్రులు కూడా జరిగిన బడిబాట ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పోషణతో కూడిన విద్య అందించడం లక్ష్యం



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 12 :** అంగన్ వాడీ కేంద్రాలలో పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యమని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని బుడిగ జంగాల కాలనిలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట – అంగన్ వాడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణతో కూడిన విద్యను అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామని వెల్లడించారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లల నమోదు, ప్రీస్కూల్ హాజరు పెంచడం అమ్మ మాట అంగన్ వాడీ బాట లక్ష్యం అన్నారు.ప్రైవేట్ కు ధీటుగా అంగన్ వాడీ కేంద్రం బడులలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి సిలబసును రూపొందించారని, ఆట పాటలతో పిల్లలకు విద్య, సృజనాత్మక వెలికితీయడం జరుగుతుందని అన్నారు. అంగన్ వాడీల్లోని పిల్లలకు ప్రభుత్వం యూనిఫాం, ఆట వస్తువులు, ఫర్నిచర్, మ్యాట్లు,ప్రియదర్శిని పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలకు అమ్మ ఒడి అనంతరం అంగన్ వాడి బడి ఒడి ద్వారా మెరుగైన సేవలు అందజేయనున్నామని తల్లిదండ్రులు దగ్గరున్న అంగన్ వాడీల్లో పిల్లల చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని, ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ సరిత, ఆయా, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

**-బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్**



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 12 :** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఇళ్ళు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించామని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ లు అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గురువారం ముగ్గులు పోశారు.ఈ సందర్భంగా సుభాష్, నర్సాగౌడ్ లు మాట్లాడుతూ..గత ప్రభుత్వ పాలనలో బుగ్గారం మండల కేంద్రానికి చెందిన బుధారపు కళావతి, బుదారపు లక్ష్మి ల ఇండ్లు అగ్నిప్రమాదం జరిగి దగ్ధం కావడం జరిగిందని సమయంలో ఎవరు ఏమి పట్టించుకోకపోవడంతో మేమే వారికి ధైర్యం చెప్పామన్నారు. బాధితులకు అప్పటి ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందలేదని, కనీసం ఎలక్షన్ల ముందు బి ఆర్ ఎస్ పాలనలో ఇచ్చిన డబల్ బెడ్రూమ్ మంజూరు పత్రాలు కూడా ఇవ్వలేక పోయారని సుభాష్, నర్సాగౌడ్ లు విమర్శించారు. ఘటన జరిగిన సమయంలో తక్షణ సహాయం కింద వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మన కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, మా ప్రభుత్వం వచ్చాక మీకు ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని ఇచ్చిన హామీ మేరకు మొదటి విడత లోనే మంజూరు చేయించి నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు భావోద్వేగంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారని వారు వివరించారు.

## తాట్లవాయి గ్రామంలో పోచమ్మ బోనాలు



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 12 :** రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.ప్రతి ఇంటి నుండి మహిళలు అమ్మవారి బోనాలను పోచమ్మ దేవాలయంలో సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు రాజేందర్,తిరుపతి,అజయ్, గంగారాం,గంగాధర్, శ్రీనివాస్,శంకర్ , గ్రామ ప్రజలు మహిపాల్,శ్రీనివాస్, సత్యం, సురేష్, గంగాధర్, మహేష్, అంజిత్,రాజు, చంద్రయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సినారే సాహిత్యం అజరామరం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 12 :** సినారే సాహిత్యం విశ్వ విఖ్యాతి గాంచిందని, ఆయన సాహిత్యం అజరామరమని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు కొనియాడారు. గురువారం జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సినారే వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సాహిత్యం పై కవి సమ్మేళనం చేశారు. ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కారాజు శ్రీ లక్ష్మీ, ములస్తం లావణ్య, ఓడెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన టౌన్ సీఐ కరుణాకర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 12 :** జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పెరుక కరుణాకర్ ఎస్పీ అశోక్ కుమార్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను కలిసి పూల మొక్కను అందజేశారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 12 :** ధర్మపురి మండలం జైన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ,ఏకరూప దుస్తులను గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుజాత, మాజీ ఎంపీటీసీ ధర్మపురి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు కుంట సుధాకర్ , మాజీ సర్పంచ్ కుడిక్యాల మహేష్ లావణ్య,అల్లె రమేశ్ కట్ట లక్ష్మణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర హరి , గ్రామప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 12 :** ధర్మపురి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్సు కోర్సు బోధించుటకు అతిథి అధ్యాపకుల నియామకానికి ఆసక్తికల, అనుభవం కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు.కంప్యూటర్ సైన్సు సబ్జెక్టు బోధించుటకు బిఈ/ బి టెక్ (సిఎస్సి/ ఐ టి),ఎంసిఏ/ఎంఎస్సి (కంప్యూటర్/ఎంఎస్.ఐటి) చేసిన వారు అర్హులు అని, ఇంగ్లీషు సబ్జెక్టు బోధించుటకు ఎంఏ ఇంగ్లీషు, బిఈడి చదివిన వారు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 14,15 లలో సాయంత్రం 4 గంటల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో దరఖాస్తు చేసుకోగలరని అరుణ కోరారు.

## నేడు మెట్‌పల్లిలో భూభారతి సదస్సు




**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 12 :** మెట్ పల్లి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుకు స్థానిక తహసీల్దార్ హాజరు అవుతారని, పట్టణంలో ఎవరివైన భూములకు సంబంధించిన సమస్యలుంటే రెవెన్యూ సదస్సుకు వచ్చి, అధికారులకు విన్నవించాలని, ఈ మేరకు, అవసరమైన ప్రతి ఒక్కరు భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎర్రోళ్ల హన్మండ్లు, సేవాదల్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, పుల్లూరు వెంకటేష్, బుర్ర మహేందర్, మగ్గిడి సంతోష్లు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 12 :** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేటలో గురువారం అంగన్వాడి ఉపాధ్యాయులు ఆమెటి శ్రీలత ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీలత మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి పాఠశాలకు పంపించాలంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి పాఠశాలను పండుగ వాతావరణంగా తీర్చిదిద్ది తల్లిదండ్రులకు పిల్లలను అంగన్వాడీ కి పంపించాలని సమావేశపరిచి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు సుద్దాల కృష్ణవేణి, దాసరి లక్ష్మి, ఆశ వర్కర్ సుజాత, పాల్గొన్నారు.

## కేజీబీవీలో గెస్ట్ లెక్చరర్లకు దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 12 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-26 సంవత్సరానికి కంప్యూటర్ సైన్స్ బోధించడానికి అర్హులైన అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారి శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 16 సాయంత్రంలోపు కళాశాలలో హాజరుకావాలన్నారు. అధ్యాపకులు బీఈ, బీటెక్(సీఎస్ఈ/ ఐటీ), ఎంసీఏ, ఎమ్మెస్సీ కంప్యూటర్స్ చేసి ఉండాలి. అలాగే ఇంగ్లీష్ సబ్జెక్టుకు ఎమ్మె ఇంగ్లీష్, బీఎడ్ చేసినవారు అర్హులన్నారు.

# ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తా

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 12 :** మల్యాల మండలం నూకపల్లి శ్రీజ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ఆలయ 11వ వార్షికోత్సవం సందర్భం గా ఆలయంలో స్థానిక నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ నూకపల్లిలోని డబుల్ బెడ్రూంలను



జగిత్యాల మున్సిపాలిటీ లోని విలీనం చేయడంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, డబుల్ బెడ్రూం ఇండ్లకు మౌళిక వసతుల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.35 కోట్లను మంజూరు చేశారని, జగిత్యాల శివారు ప్రాంతాలు విలీనం కాగా వాటి అభివృద్ధికి రూ.20కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు అయ్యాయని తెలిపారు. సరస్వతి మాత ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బండారి వేణుగోపాలరావు,బండారి దివాకర్ రావు. ఎలిమిళ్ల సత్తయ్య, గంప రాములు, కృష్ణరావు, చకినం ప్రసాద్, దామోదర్రావు, రంగు మహేస్, ములసపు మహేష్, ప్రవీణ్ రావు, వంశీబాబు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# అరెపల్లిలో భూ భారతి గ్రామ సదస్సు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 12 :**

ధర్మపురి మండలం అరెపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును మండల ఇంచార్జ్ తహశీల్దార్ సుమన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డులలో ఏమైనా తప్పులు ఉన్నా, అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోయినా, ఇతర భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ లు భాస్కర్ రావు శ్రీనివాస్ సెక్రటరీ మహేష్ కారోబర్ రాజన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కుంబాల మల్లేష్ దుర్గం రాజన్న రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజ (పామ్ ఆయిల్) తోటలకు భారీ ప్రోత్సాహకాలు

**-ఎ.జ్యోతి.....రామగుండం ఉద్యానవన శాఖ అధికారి**
**-ఏక పంట విధానానికి రైతులు స్వస్తి పలికి లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట వైపు రైతులు ఆసక్తి చూపాలి**
**-పాలకుర్తి వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పాలకుర్తి)జూన్ 12 :** పామాయిల్ పెంపకాలకు పెద్ద ఎత్తున రైతులకు ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు జ్యోతి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో ఆయిల్ ఫాం క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పంటల సాగులో వైవిధ్యతను ప్రోత్స హించడం ద్వారా నేల ఆరోగ్యంతో పాటు రైతుల ఆదాయమూ మెరుగు పడుతుందని ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ విస్తరణ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను పెద్దపెల్లి జిల్లాకి 2500 ఎకరాలు లక్ష్యంగా విధించడం జరిగింది. ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లో భాగంగా నేడు ఈసాలాతక్కలపల్లి గ్రామం లోని పాలకుర్తి మండలం లో10 ఎకరాలలో మొక్కలు నేడు నాటించడం జరిగింది అని ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటకి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ తోటలు ఈ వానాకాలం లో సాగు చేయాలని సూచించడం జరుగు తుంది. ఒక ఎకరంలో 57 మొక్కల గాను రూపాయలు 20 ఒక మొక్కకి చొప్పున ఒక ఎకరం కి రూపాయలు 1140/- డిడి రూపకంగా చెల్లించవలసి ఉంటుంది అని తెలిపారు. ఆయిల్ పాము మొక్కలు నాటినందుకు గాను నాలుగు సంవత్సరాల వరకు ప్రతి



సంవత్సరము ఎకరాకు రూపాయలు 4200/- చొప్పున రాయితీ కల్పించడం జరుగుతుంది .అదేవిధంగా బిందు సేద్య పరికరాలకు 90% మరియు ఎస్సీ ,ఎస్టీ రైతులకు గాను 100% రాయితీ కల్పించడం జరుగుతుంది. మూడు సంవత్సరాల తర్వాత వచ్చే పంటను మన జిల్లాలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతి పల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న తిరుమల ఆయిల్ కేం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దిగుబడిగా వచ్చిన గెలలని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అందువలన రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేయడం జరుగుతుంది. ఆసక్తి గల రైతులు వారి యొక్క పట్టా పాస్ బుక్ ,ఆధార్ ,బ్యాంక్ ఎకౌంటు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా రామగుండం ఉద్యాన వన శాఖ అధికారి శ్రీమతి ఏ. జ్యోతి మరియు పాలకుర్తి మండలం వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ కోరారు. గురువారం చేపట్టిన ఆయుపాం మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం లో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్ ,డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు, పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర మున్నూరు కాపు నేతలతో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భేటీ



**-ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రి వర్గంలో ప్రాధాన్యత కల్పించాలి**

**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట జూన్12 :** రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నేతలతో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం హైదరాబాద్ గాంధీ భవన్లో బేటి అయ్యారు, మున్నూరు కాపు సామాజిక వర్గానికి న్యాయం చేయాలని . పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను రాష్ట్ర నలుమూలల నుండి వివిధ జిల్లాల నుండి వచ్చిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపులకు అన్యాయం జరిగిందని నేతలు మహేష్ కుమార్ గౌడ్ ఎదుట తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్ల నమ్మకంతో ఉన్న మున్నూరు కాపులకు తగిన స్థానం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని వారు మహేష్ కుమార్ గౌడు కు వినతిపత్రం అందజేశారు. ఈ భేటీ లో రాష్ట్ర నలుమూలల నుండి వివిధ జిల్లాల మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ భేటీ రాజకీయాల్లో కీలక మలుపుగా మారే అవకాశముంది. 25%ఉన్న మున్నూరు కాపులకు తగిన సమునితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపు సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య ఆధ్వర్యంలో జిల్లా నుండి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రతినిధులు వడ్నాల నరసయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శంకర్ ఉపాధ్యక్షులు నామాల. పోచేట్టి, దుమాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చిలుక రమేష్, కూరగాయల. కొమురయ్య జిల్లా నాయకులు ఎర్రం మల్లయ్య, నందికిషన్, ఇప్ప పూల లక్ష్మణ్, కొమురిశెట్టి తిరుపతి బొప్ప బిక్షపతి, వేములవాడ నియోజకవర్గం పటేల్ సంఘము అధ్యక్షులు సారా. శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు వెలిచాల. మల్లేశం మార్కెట్ కమిటీ అధ్యక్షులు కచ్చకాయల ఎల్లన్న, డైరెక్టర్ సాసల. మల్లారెడ్డి ఎదురు గట్ల సర్పంచ్ సోయినేని కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు ఎర్రం ఆగయ్య ,కచ్చకాయల. బాలరాజు ,తోట శంకర్ ,భూమేష్ ,చింతపంటి లక్ష్మిరాజము ,చింతపటి మల్లేశం ,రాజారామ్ , తదితరులు పాల్గొన్నారు

# పండుగ వాతావరణంలో పాఠశాల ప్రారంభం



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్ దాస్ పేట్ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం పండుగ వాతా




వరణంలో ప్రారంభించడం జరిగింది .పాఠశాల పరిసరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి బెలూన్లు మామిడి తోరణాలు, అరటి ఆకులతో ఆకర్షణీయంగా అలంకరించారు. విద్యార్థులు నూతనోత్తేజం తో,ఉత్సహం తో పాఠశాలకు హాజరయి స్నేహితులతో ఆటపాటలలో పాల్గొనడం జరిగింది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్,ఉపాధ్యాయులు నరేష్, రజిత, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

# పొంచివున్న ప్రమాదం

**-పదిర బ్రిడ్జిపై గుంతలు**
**-ఆదమరిస్తే అంతే**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూన్ 12 :** ఎల్లారెడ్డిపేట సిరిసిల్ల ప్రధాన రహదారిలోని పదిర బ్రిడ్జి గుంతల మయంగా మారింది. ఆ మార్గంలో ప్రతి రోజు వందలాది వాహనాలు నడుస్తుంటాయి. వాహన దారులు ఆద మారిస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అక్కడ ప్రమాదం పొంచి ఉన్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. గత కొన్ని నెలల క్రితం ప్రమాదాన్ని గుర్తించిన ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు జనం కోసం జర్నలిస్టులు అనే నినాదంతో శ్రమదానం చేసి గుంతను పూడ్చి ప్రమాదాన్ని నివారించే చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అదే స్థానంలోనూ ,మరికొన్ని చోట్ల గుంతలు పడ్డాయి. అధికారులు,నాయకులు వెంటనే స్పందించి బ్రిడ్జిపై గుంతలు పూడ్చి ప్రయాణికులకు ప్రమాదం జరుగకుండా నివారణ చర్యలు చేపట్టవలసిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

